


# హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం

**హిందూ సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ**

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19( ప్రజాజ్యోతి )**

హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీ శ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ పిలుపు నిచ్చారు. ఆదివారం రోజున కరీం నగర్ లోని బృందావన్ గార్డెన్ లో హిందూ సమ్మేళనం జరిగింది.



2



## ముఖ్యమంత్రిపై అనవసరపు ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం

మేడిగడ్డ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి

**ధర్మారం,ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి న్యూస్):**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి కేటీఆర్ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలా కుతలం చేసిందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం కావడానికి ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్ప నలో అధికారుల ప్రమేయం

2

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**



కోనరావుపేట, ఏప్రిల్.19(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అన్నారు..

ఆదివారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ సర్పంచ్ కమ్మరి స్వప్న నాగరాజు, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ మాడుగుల ఆమని శ్రీకాంత్,మరిమడ్ల గ్రామ సర్పంచ్ కోల స్వాతి శ్రీనివాస్, లు నిమ్మపల్లి గ్రామ వార్డు సభ్యులు మ్యాదరి రాఘవేందర్, దేవయ్య, పూజారి లావణ్య లింబయ్య లు కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..

వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు,వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు..

2

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన రాచరిక పాలన

**బీఆర్ఎస్ నేతలు గుంట నక్కలు..**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు..**

**కేటీఆర్ క్రాస్ బ్రీడ్ నాయకుడు...**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్...**



2

# జగిత్యాలలో రాజకీయ సెగ

**కేసీఆర్ సభకు ముందే ఉద్రిక్తత!**

**మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఫ్లెక్సీ ధ్వంసం..**

**ఆందోళనలో జీవన్ రెడ్డి అనుచరులు....**

7



# బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం మంత్రి

**పెగడపల్లి ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి**

**పెగడపల్లి మండలం నందగిరి గ్రామంలో**

హార్వెస్టర్ బావిలో పడి జరిగిన ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు





## హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి హాజరైన స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంపర్క్ ప్రముఖ్ ఎన్నమనేని అశోక్ రావు మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. మరొక మహిళా వక్త నీలిమా మాట్లాడుతూ పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు. సమ్మేళనంలో పాఠశాల విద్యార్థులచే వేయబడిన నాటికలు, సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో, భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు గూడ అశోక్ రెడ్డి, మేకల ఓంప్రకాశ్, డిప్యూటి మేయర్ సునీల్ రావు, కార్పోరేటర్ లు నాంపల్లి రేణుక శ్రీనివాస్, సాగాని కొమురయ్య మరియు దక్షిణామూర్తి, నాగరాజు, గజేందర్, రవీందర్, రాజిరెడ్డి, మల్లారెడ్డి, మామిడి రమేశ్, ఆదిరెడ్డి, భగత్ నగర్ బస్తీ లోని వివిధ కాలనీల నుండి తరలివచ్చిన హిందూ బంధువులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యం అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా వంటి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు...గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్క పథకాన్ని రద్దు చేయకుండా వాటిని అమలు చేస్తున్నే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా విజయం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయ ఢంక మోగిస్తున్నారని అన్నారు..నేడు పార్టీలో చేరిన వారి బాగోగులు కాంగ్రెస్ పార్టీ చూసుకుంటుందని అన్నారు.. వారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేస్తామని అన్నారు..పేద ప్రజలకు ఇల్లు లేని నిరుపేదలకు, రేకుల షెడ్ లో ఉన్నవారికి రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేషమని తెలిపారు..కాంగ్రెస్ పార్టీ సర్పంచులు లేని గ్రామాల్లో కూడా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేస్తామని ఎన్నికల అయ్యాక రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా మన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ముందుకు పోతామని తెలిపారు.. ఇందులో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ రెడ్డి, ఫిరోజ్ పాషా,డైరెక్టర్లు మాజీ జెడ్పిటిసి బండ నరసయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం మంత్రి

(మొదటి పేజీ తరువాయి)



పెంగడపల్లి మండలం నందగిరి గ్రామంలో హార్వెస్టర్ బావిలో పడ్డ ప్రమాద స్థలాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం సాయంత్రం సందర్శించారు ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు

మరణించిన హార్వెస్టర్ డ్రైవర్ మధు మృతదేహాన్ని బయటకు తీసే చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు ప్రమాదానికి కారణమైన బావిని మంత్రి పరిశీలించారు మృతదేహాన్ని పలికితీయడానికి తగిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను ఫోన్ లో మంత్రి ఆదేశించారు మృతదేహం వెలికి తీసిన తర్వాత పోస్టుమార్టం అయ్యేవరకు అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు కాంగ్రెస్ మండల నాయకులు బాధిత కుటుంబానికి అండగా నిలవాలి మంత్రి సూచించారు

నందగిరి గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న బావితో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు అధికారులు సోమవారం నందగిరి గ్రామాన్ని సందర్శించి తగిన జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి ఫోన్ లో అధికారులను ఆదేశించారు

# ముఖ్యమంత్రిపై అనవసరపు ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం

(మొదటి పేజీ తరువాయి)

కంటే కేసీఆర్ తానే ఇంజనీర్ గా ముందుకు వెళ్లి కాళేశ్వరం ప్రాజెక్టును కులేశ్వరం ప్రాజెక్టుగా మార్చారని మంత్రి అన్నారు.కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 20వ తేదీన మేడిగడ్డ సందర్శనకు వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ ను కేటీఆర్ ను ఎక్కువ సార్లు విమర్శించిన వ్యక్తి జీవన్ రెడ్డి అని మంత్రి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎం గా మార్చారని పేరు పెట్టింది జీవన్ రెడ్డి అని మంత్రి అన్నారు.జీవన్ రెడ్డి పార్టీ మారే విషయంపై స్థానిక నాయకత్వం నుండి జాతీయ నాయకత్వం వారికి చర్చలు జరిపామని ఆయన పార్టీ మారతానని జీవన్ రెడ్డి వెళ్తున్నారని మంత్రి అన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూసి ఓర్వలేక కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అన్నారు. 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఏనాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నోరు జారలేదని మంత్రి గుర్తు చేశారు.అధికారంలో ఉన్న సమయంలో అక్రమంగా సంపాదించిన డబ్బుతో కేటీఆర్ కు అహంకారం ఎక్కువై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డినీ విమర్శిస్తున్నారని మంత్రి అన్నారు.పదేళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని రాష్ట్ర కాంగ్రెస్ చెట్టు నీడగా ఉన్న ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. జీవన్ రెడ్డి భుజంపై తుపాకీ పెట్టి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని బీఆర్ఎస్ పార్టీ శిఖండి రాజకీయాలు చేస్తుందని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జగిత్యాలలో ఏర్పాటు చేసిన సభ బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభనా..? జీవన్ రెడ్డి చేరిక సభనా..?చెప్పాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోరాటం చేస్తున్నారని ఇందులో భాగంగా నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై రేవంత్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు. పార్లమెంటులో బిజెపి మహిళా బిల్లు ప్రవేశపెడితే కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.సోమవారం సాయంత్రం నిర్వహించే ముఖ్యమంత్రి సభకు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏఎంసీ చైర్మన్ రూపుల నాయక్,డిసిసి కార్యదర్శి కొత్త నరసింహులు, వైస్ చైర్మన్ అడిగే లింగయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన రాచరిక పాలన

**జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ విషం కక్కుతున్న బీఆర్ఎస్ నేతలు గుంట నక్కలని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'సింహం' అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ఆదివారం జగిత్యాలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బీఆర్ఎస్ అగ్రనేతల పై నిప్పులు చెరిగారు.



**పదేళ్ల రాచరిక పాలన మీద..**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన రాచరిక వ్యవస్థను తలపించింది. కొండగట్టు బస్సు ప్రమాదంలో 60 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతే, అప్పటి సీఎం కేసీఆర్ కనీసం పరామర్శకు కూడా రాలేని పరిస్థితి" అని లక్ష్మణ్ కుమార్ ధ్వజమెత్తారు. ధర్మపురి నియోజకవర్గానికి వస్తే తాను చేసిన అభివృద్ధిని చూపిస్తానని, దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. అదే సమయంలో తాను సిరిసిల్లకు వచ్చి నేరెళ్ల దళితులపై జరిగిన అరాచకాలను ప్రశ్నిస్తానని, దీనికి కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, కేటీఆర్ వాడిన 'క్రాస్ బ్రీడ్' అనే పదాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. కేటీఆర్ అక్రమ సంపాదనతో వచ్చిన అహంకారంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు.గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీవన్ రెడ్డికి క్రాస్ ఓటు వేయించిన కేటీఆరే అసలైన క్రాస్ బ్రీడ్ నాయకుడు. తనను లోఫర్ అని విమర్శించిన జీవన్ రెడ్డిని ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు?" అని సంజయ్ కుమార్ ప్రశ్నించారు.

**రాజకీయ విలువలు ఎక్కడ?**

తాను రాజకీయాల్లోకి రాకముందే తన కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉందని, పదవుల వల్ల ఆస్తులు కరగడమే తప్ప సంపాదించుకోలేదని సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కల్వకుంట్ల కుటుంబం వచ్చిన తర్వాతే వారి అహంకారపు మాటలతో రాష్ట్రంలో వెలమ సామాజిక వర్గ గౌరవం తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు.చొక్కారావు, చెన్నమనేని విద్యాసాగర్ రావు వంటి నేతలు ఎంతో హుందాగా రాజకీయం చేశారని, నేటి బీఆర్ఎస్ నేతలు ఆ సంస్కృతిని మంటగలుపుతున్నారని ఆయన విమర్శించారు.

# హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)**

హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీ శ్రీశ్రీ విష్ణుసేవా నందగిరి స్వామీజీ పిలుపునిచ్చారు. ఆదివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి హరిహర దేవాలయంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము




చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ ఎస్ ఎస్. స్థాపన జరిగిందని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశ భక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. హిందూ చైతన్యంతో దేశంలో అన్ని రంగాలు పరిపుష్టం అయ్యాయని పేర్కొన్నారు. పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు .సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ,కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు,నిర్వహణ సమితి అధ్యక్షులు మల్లు గారి దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి శ్రీనివాస్, కోశాధికారి అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి,గాలిపల్లి సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి, నర్సపేట గ్రామ సర్పంచ్ బెంద్రం శంకరమ్మ, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రచన,నిర్వహణ సమితి సభ్యులు చిలుముల బాలనాగచారి,రమణా రెడ్డి ,సమితి సభ్యులు,పాల్గొన్నారు.



## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులకు బీమ్ సేన మిత్ర బృందం సన్మానం

**ముస్తాబాద్, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి ):** అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులను బీమ్ సేన మిత్ర బృందం వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 25 కేజీల బియ్యాన్ని ఫౌండేషన్‌కు అందజేశారు. ఈ సహకారం పట్ల అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, బీమ్ సేన మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ సేవలో భాగంగా అందించిన ఈ సహాయం మరింత సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరం.

**కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి...**



కొనరావుపేట, ఏప్రిల్.19(ప్రజాజ్యోతి) మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని ఇది మీ ప్రాణానికే కాదు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి నడపడం వల్ల తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల నిర్వహించిన తనిఖీలలో నలుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు వీరిలో ఇద్దరికీ ఐదు వేల జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించగా మరో ఇద్దరికి మూడు వేల రూపాయలు జరిమానా ఒకరోజు జైలు శిక్ష విధించారు ఈ కేసులను విచారించిన న్యాయమూర్తి మొత్తం నలుగురికి కలిపి 16 వేల జరిమానా విధించారు రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన ఆరివ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మోటార్ వెహికల్స్ యాక్ట్ ప్రకారం మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాతో పాటు లైసెన్స్ సస్పెన్షన్ జైలు శిక్ష కూడా పడుతుందని అన్నారు.



## ప్రజాజ్యోతి దినపత్రిక గెట్ టు గెదర్ ప్రోగ్రాం

**వేములవాడ,ఏప్రిల్,19:ప్రజాజ్యోతి.** ఆదివారం రోజున ప్రజా జ్యోతి యజమాన్యం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో చీఫ్ కొమ్మెర తిరు పతి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాజ్యో తి దినపత్రికలో కరీంనగర్ ఉమ్మ డి జిల్లాలో పనిచేయు పాత్రికే యులను కొండగట్టు శ్రీ ఆంజనే య స్వామి దర్శనం చేయించి తర్వాత గెట్ టు గెదర్ ప్రోగ్రాంలో తిరుపతిరెడ్డి పాల్గొని పాత్రికే యు లకు సమాజంలోని సమస్యల పై న ఎలా వార్తలు రాయాలి ఎలా స్పందించాలి పాత్రి కేయులకు ఎ లాంటి సమస్యలు ఉన్నాయి వా రు ఏవిధంగా ఉండాలి అనే విష యాలపై అన్ని సమస్యల పైన కు శాకషంగా చర్చించి వారికి ఉన్నా సమస్యల పైన అందరి సలహాలు సూచనలు తీసుకోని పరిష్కారం చూపారు ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాత్రికేయులు పాల్గొన్నారు

## కాటారం బహిరంగ సభను విజయవంతం చేయండి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)** కాటారం మండలంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజి అధ్యక్షుడు వినయ్ కుమార్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, అసెంబ్లీ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇతర మంత్రులతో కలిసి మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ, కాళేశ్వరంలో పర్యటించి అనంతరం కాటారం మండలం నస్తూరిపల్లిలో రైతు సోదరుల కోసం నిర్వహించనున్న కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి రెండో విడత రైతు భరోసా నిధుల్ని విడుదల చేస్తారని కాటారంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ కోరారు.ఇల్లంతకుంట మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

**ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సర్కిల్ లోని పేద తరగతి వారి కి**

## 1325రూపాయలుకు విద్యు త్కనెక్షన్

**వేములవాడ,ఏప్రిల్,19:ప్రజాజ్యోతి.**విద్యుత్తు మీటర్ లేని పేద తరగతి (BPL) విద్యుత్ వినియోగ దారులకు రాయితీ ధరలతో కొత్త సర్వీసులను మంజూరు చేస్తూ టీజీఎన్పీడీసీఎల్ (TGNPDCL) యాజమాన్యం కీలక ఉత్తర్వులు జారీ చేసిందని రాజన్న సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ టి. వేణుమాధవ్ తెలిపారు. 500 వాట్ల లోపు విద్యుత్ వినియోగించే వారి సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు వినియోగదారులు కింది విధంగా అతి తక్కువ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

**చెల్లించాల్సిన రుసుముల వివరాలు:**

దరఖాస్తు రుసుము: రూ. 2500 సర్వీస్ లైన్ ఛార్జీలు: రూ. 50000 డెవలప్మెంట్ ఛార్జీలు: రూ. 60000 సెక్యూరిటీ డిపాజిట్: రూ. 20000 మొత్తం చెల్లించాల్సిన రుసుము: రూ. 132500 మాత్రమే ఈ కనెక్షన్ల మంజూరు సమయంలో వినియోగదారులు తమ ఈ కింది వివరాలను అధికారులకు విధిగా నమోదు చేయించాలని ఆయన తెలిపారు:ఆధార్ కార్డు నంబర్, ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) నంబర్, మొబైల్ నంబర్, సెన్సస్ ఐడీ, పుట్టిన తేదీ, లింగం, సామాజిక వర్గం, వృత్తి, ఇంటి నంబర్, వార్డు నంబర్, గ్రామ పంచాయతీ ఐడీ / మున్సిపల్ ఐడీ, మరియు జిల్లా ఐడీ. రాజన్న సిరిసిల్ల సర్కిల్ పరిధిలోని అర్హులైన బీపీఎల్ వినియోగదారులు అందరూ ఈ సదావకాశాన్ని ఉపయోగించుకుని, రాయితీ డెవలప్మెంట్ ఛార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి తమ విద్యుత్ కనెక్షన్లను వెంటనే క్రమబద్ధీకరించుకోవాలని కోరారు.



## బదనకల్ గ్రామంలో ఆలయాలకు అలారం లాక్‌ల పంపిణీ

**ముస్తాబాద్, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలంలోని బదనకల్ గ్రామంలో ఆలయాల భద్రతను దృష్టిలో ఉంచుకొని అలారం లాక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ముస్తాబాద్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గణేష్ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ సహకారంతో నిర్వహించబడింది.గ్రామంలోని ఆలయాలలో ఉన్న విగ్రహాల పరిరక్షణతో పాటు దొంగతనాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ లాక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు, ఆలయ అర్చకులు, హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ గణేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే ముందు తమ ఇళ్లకు కూడా ఇలాంటి అలారం తాళాలు వేసుకుంటే మరింత భద్రత కలుగుతుందని, దొంగతనాలను సమర్థంగా అరికట్టవచ్చని సూచించారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి: మున్సిపల్ చైర్మన్ పిలుపు

**జమ్మికుంట,ఏప్రిల్19 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో ఈ నెల 25న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం, గోపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. పట్టణం, పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు. హిందూ సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. గోపూజ ద్వారా పర్యావరణ, ఆధ్యాత్మిక విలువలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందా రాజు, బచ్చు భాస్కర్, యాంసాని సురేష్, రాజ్ కుమార్, ప్రజాప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.



# ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం



### ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు

## ఉపయోగించుకోవాలి.

**ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్**

**ధర్మారం,ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని రామయ్యపల్లి, కొత్తపల్లి,బుచ్చయ్య పల్లి, నరసింహులపల్లి,ఖానంపల్లి, పైడిచింతలపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్ ఆదివారం ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని అన్నారు.వివిధ గ్రామాల సర్పంచ్ లు,వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, డైరెక్టర్లు, డిసిసి కార్యదర్శి కొత్త నరసింహులు,సీనియర్ నాయకులు కొడారి హనుమయ్య,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య...**



**కొనరావుపేట, ఏప్రిల్.19(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం మామిడిపెల్లి గ్రామంలో ఐకెపి మరియు ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆదేశాల మేరకు కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వానికి మద్దతు ధరకు అమ్ముకోవచ్చని తెలిపారు దీంతో మధ్యవర్తుల సమస్యలు తగ్గి రైతులకు న్యాయమైన ధర లభిస్తుందని అన్నారు కొనుగోలు కేంద్రంలో తూకం, నిల్వ, చెల్లింపుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలతో తీసుకురావాలని సూచించారు. రైతులు వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని కోరారు. . మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ , డైరెక్టర్ మల్లారెడ్డి సివిల్ సప్లై డి ఎస్ ఓ, డి ఎం , సర్పంచ్ లక్ష్మారెడ్డి, దేవరాజు ,తిరుపతి, గౌతమి, ప్రశాంత్, కార్యదర్శి ఫిరోజ్ పాషా, మాజీ జెడ్పిటిసి బండ నరసయ్య యాదవ్ ,సీనియర్ నాయకులు బోర్ర రవి, గ్రామ శాఖ అధ్యక్షులు జూకంటి మల్లేశం ఎక్కల దేవి శ్రీనివాస్ నీరటి సంజీవ్, కిషన్ రెడ్డి, రాంరెడ్డి ,లింగారెడ్డి, సాగర్, స్వామి, మహిళా సంఘం అధ్యక్షులు ఐకెపి ఏపీఎం సీసీలు రైతులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## దేవాలయ భద్రతకు తోడ్పాటు సీసీ కెమెరాల బహుకరణ

**వీణవంక, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామాంజనేయ దేవాలయానికి సీసీ కెమెరాలు బహుకరించడం జరిగింది. దేశాయిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు మంద మధుసూదన్ రెడ్డి (మాజీ ఎంపీపీ) జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు మంద రాంరెడ్డి రూ.20 వేల విలువగల 5 సీసీ కెమెరాలను మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డికి అందించారు.ఈ సందర్భంగా మేకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ, మంద మధుసూదన్ రెడ్డి వీణవంక మండల తొలి ఎంపీపీగా ప్రజలకు విశేష సేవలు అందించారని, తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా ప్రజల సేవకే అంకితం చేశారని గుర్తు చేసుకున్నారు. వారి జ్ఞాపకార్థంగా సీసీ కెమెరాలను బహుకరించిన కుమారుడు మంద రాంరెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, సీసీ కెమెరాల దాత మంద రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ముద్దసాని బిక్షపతి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు పల్లెర్ల కిరణ్ గుప్తా, మేకల తిరుపతిరెడ్డి, దూలం కిరణ్, స్వామి,కిష్టయ్య, కొమురయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జనగణన చేయాలి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ - 19 (ప్రజాజ్యోతి)** జనగణన 2027 ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి సూచించారు.జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్* డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ, గంభీరావుపేట, తంగళ్ళపల్లి, కోనరావుపేట, వేములవాడ రూరల్ మండలంలో శిక్షణ కేంద్రాలను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పరిశీలించారు.మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు.శిక్షణలో జన గణన జిల్లా ఇంచార్జి తిరుపతి, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభం

**మెట్పల్లి, ఏప్రిల్ 19,ప్రజా జ్యోతి:**పట్టణం లోని బరకత్పురాలోని ఇదారా తలీమ్ ఉల్ ఖురాన్ వారి అద్వర్యంలో పవిత్ర రంజాన్ మాసంలో జరిగిన క్విజ్ ప్రోగ్రాం కు సంబందించి ఇందులో పాల్గొన్న 63 బాలురు మరియు బాలికలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది ఇంధులో రిపోర్టర్ అజీం కుమార్తే ఆయేషా హురైన్ రెండోవా బహుమతి పొంధారు . అలగే క్రియేటివ్ మైండ్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంబించాటం జరిగింది. ఈ కార్యక్రమములో 110 విద్యర్తులకు బహుమతులతో సత్కరించటం జరిగింది ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ ముఫ్తీ అబూబకర్ సిద్దిక్ మాట్లాడుతు తమా స్కూల్ లో అడ్మిషన్లు తీసుకోవలి అని తల్లి తండ్రులను కోరారు .

# గుట్టల్లో బ్లాస్టింగ్ !

**చిగురుమామిడి/ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి**

చిగురుమామిడి మండలంలో అక్రమ మైనింగు కార్యకలాపాలు రోజు రోజుకూ తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రానైట్ రాళ్లు, ఇసుక వంటి ఖనిజాలను తవ్వడమే కాకుండా, నియమ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి బ్లాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గుట్టలు, పర్వత ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున వరకు ఈ తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ అక్రమ తవ్వకాల ప్రభావం పర్యావరణంపై తీవ్రంగా పడుతోంది. పర్వత ప్రాంతాలు దెబ్బతింటుండగా, భూగర్భ జలాల మట్టం క్రమంగా పడిపోతున్నదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక లోడుతో వెళ్తున్న ఈ వాహనాలు గ్రామీణ రహదారులను దెబ్బతీస్తూ ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. రెండు నెలల క్రితం చిగురుమామిడి ప్రధాన రహదారిపై ఒక లారీ నుంచి భారీ గ్రానైట్ బండ కిందపడిన ఘటన స్థానికులను భయాందోళనకు గురిచేసింది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. భద్రతా చర్యలు లేకుండా ఈ తవ్వకాలు సాగుతుండటంతో ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. అక్రమ మైనింగును అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రివేళల్లో పర్యవేక్షణ పెంచాలని, అనుమతి లేకుండా తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంజయ్య స్పందిస్తూ, అక్రమ మైనింగును పూర్తిగా అరికట్టాలని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ప్రాణ భద్రత, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**శంకరపట్నం: ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామానికి చెందిన ఎండి వహీద్ ఇటీవల అనారోగ్యనికి గురై మరణించడం వల్ల తోటి స్నేహితులు టెన్త్ క్లాస్ బ్యాచ్ మేట్స్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం(22000) వేల రూపాయలు క్వింటాల్ బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. చీకట్ల సతీష్ తుమ్మ సుధాకర్, చీకట్ల రాజమొగిలి, ఎండి జహీరుద్దీన్, మక్త సతీష్, మే దుదల వెంకన్న, సబిత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ఓ మహాత్మా. గీట్ల.ఎప్పుడు మా మదిలో ఉంటావు.



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని .కూనారం గ్రామానికి చెందిన. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే. గీట్లముకుంద రెడ్డి. 12వ వర్ధంతి వేడుకలను. కూనారం గ్రామస్తులు. ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఆయన చేసిన సేవలను పలువురు. కొనియాడారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ డొంకెన విజయ మొగిలి. మాజీ కొమురయ్య. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కవ్వంపల్లి శ్రీకాంత్ .ఏఎంసి డైరెక్టర్ దోమటి రాజయ్య. పిండం శ్రీనివాస్. సిరిపురం రమేష్.వివిధ పార్టీల నాయకులు. కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం కేసు నమోదు



**కోనరావుపేట, ఏప్రిల్ .19(ప్రజా జ్యోతి)**కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామానికి చెందిన కుతాడి అనిత (19) అనే మహిళ అదృశ్యమైందని అనిత ,భర్త కుతాడి బాలకిషన్, పోలీసులకు పిర్యాదు చేశాడు. గ్రామానికి చెందిన కుతాడి అనిత ఆదివారం తెల్లవారుజామున 2:30 గంటలకు ఇంట్లో నుండి కనిపించకుండా పోయిందని చుట్టుపక్కల గ్రామాల్లో బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## సైదాపూర్ మండలంలో జనగణన 2027 శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**సైదాపూర్, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)**సైదాపూర్ మండలం వెంకెపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) వేదికగా జనగణన 2027 దశ-1 (హౌస్ లిస్టింగ్ జనగణన) కార్యక్రమంపై మండల స్థాయి ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు ఆదివారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మండల సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ మరియు తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, రాబోయే జనగణన ప్రక్రియను పకడ్బందీగా ఎలా నిర్వహించాలో క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

ఫీల్డ్ ట్రైనర్లు బి. రమేష్ మరియు వై. కొండల్ రెడ్డి గారు ఎన్యుమరేటర్లకు హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డేటా సేకరణ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ శిక్షణలో ఎంఫిఎస్ఓ (MFSO) మహేందర్, జీపీఓ (GPO) స్వప్న గారు పాల్గొని సిబ్బందికి తగు సూచనలు చేశారు.మండల పరిధిలోని ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఈ శిక్షణకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**కల్వకుంట్ల గోపాల్ రావు**



**ముస్తాబాద్, ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి ):**వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు డిమాండ్ చేశారు.ఏప్రిల్ నెలలోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని ప్రకటించినప్పటికీ, ఇప్పటికే మే నెల సమీపిస్తున్నా ఇప్పటివరకు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రైతులు తమ ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు, అమ్మకానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులకు న్యాయం చేయాలని కల్వకుంట్ల గోపాల్ రావు విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం, పరామర్శ

**చొప్పదండి ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దళిత యువకుడు లింగంపల్లి నాగరాజు ఇటీవల వడదెబ్బ తగిలి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి ఇటీవల ఓ ఆర్ ఆర్ పైన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్దిరెడ్డి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్ , కట్టెకోల శ్రీనివాస్, బండారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వేములవాడ,ఏప్రిల్,19:ప్రజాజ్యోతి.** ఆదివారం వేములవాడ గ్రామీణ మండలం లింగంపల్లి గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీచైర్మన్ రొండి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఊరూర కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రైతులకు సాగు పెట్టుబడి సాయం అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, రేపటి నుండే రాష్ట్ర వ్యాప్తంగారెండో విడత రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే అర్హులైన రైతులకు రుణ మాఫీచేశామని,సన్నవడ్లకు క్వింటాలుకు 500 రూపాయలబోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ నియోజక వర్గంలోని రైతాంగానికి సాగునీరు,మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబుబాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వకుళభరణం శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు చెరుకు శంకర్, దైత కుమార్, ఖమ్మం గణేష్, స్థానిక మండల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాలుగొన్నారు

## తెలంగాణ జాగృతిలో గంభీరావుపేట నుంచి చేరుకలు




**గంభీరావుపేట ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలానికి చెందిన జాగృతి నాయకులు కూర సురేష్ , 40 మంది అనుచరులతో కలిసి ఆదివారం తెలంగాణ జాగృతిలో చేరారు.

ఆదివారం రోజున కల్వకుంట్ల కవిత సమక్షంలో గంభీరావుపేట మండలం నుంచి భారీగా తరలివచ్చిన మద్దతుదారులతో కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూర సురేష్ మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా యువత, మహిళలు సంఘటితం కావాలని అన్నారు. తెలంగాణ జాగృతి వేదికగా నియోజకవర్గ సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, జాగృతి నాయకులు ఎర్ర నర్సయ్య, రంగారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు

**ఎ. రాం నర్సింహారెడ్డి :సీఐ**



**గొల్లపెల్లి ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని గోవిందపల్లి చౌరస్తా లో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్థానిక గొల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఏం కృష్ణ సాగర్ రెడ్డి సిబ్బందితో కలసి వాహన తనిఖీ చేపట్టారు వాహన తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు వాహనాల తనిఖీలో 4 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసమన్నారు ధర్మపురి సిఐ ఏ. రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని త్రాగి నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చంచారు వాహన దారులు విధిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని హెల్మెట్ ధరించాలని మైనర్లు వాహనాలు నడిపితే తల్లి దండ్రుల మీద కేసులు నమోదు చేయబడుతాయని సూచించారు



## వేములవాడ పట్టణంలో ఘనంగా జరిగిన హిందూ మహాసమ్మేళనం

**వేములవాడ,ఏప్రిల్,19:ప్రజా జ్యోతి.**రాష్ట్రీయ స్వయంసేవ సంఘం వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని శతాబ్ది వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా వేములవాడ పట్టణంలో హిందూ మహాసమ్మేళనం ఘనంగా జరిగింది ఈ హిందూ మహాసమ్మేళనానికి ముఖ్య అతిథిగా కొత్తకోట శివానంద స్వామీజీ విచ్చేశారు ప్రధాన వక్తగా శ్రీ కాచం రమేష్ జీ ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్య కార్యవాహ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంఘటనలో శక్తి దాగి ఉందని ,హిందూ బంధువు లందరూ ఎంత ఐక్యతతో ఉంటే అంత శక్తి జాగరుకతం అవుతుం దని తెలుపుతూ ఈరోజుహిందూ సమాజంలో వచ్చిన చైతన్యానికి, సాధిస్తున్న విజయాలకురాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాలు గా నిశబ్ధంగా చేసినకృషి తపస్సు కారణమని తెలుపుతూ ఈ దే నమస్కారం ఈ దేశమంటే మట్టి ముద్ద కాదు ఈ దేశమంటే మహిమాన్వితమైన దేవతలు నడయాడిన పవిత్రమైన భూమి,, ఎంతోమంది దేశభక్తులకు మహా పురుషులకు జన్మనిచ్చిన పవిత్ర భూమి అని తెలుపుతూ హిందూ సమాజం ఎప్పటికీ ఎందుకంటే సంఘటితంగా ఉండాలని మన పూర్వీకులు పెద్దలు మనకోసం చేసిన త్యాగాలను స్మరిస్తూ దేశం కోసం ధర్మం కోసం జీవించాలని సందేశం ఇచ్చారు

# తెలంగాణ జాగృతిలో గంభీరావుపేట నుంచి చేరుకలు

**నెరవేరిన 30 సంవత్సరాల స్వంతింటి కల**



**గంభీరావుపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో ఆదివారం రోజునఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన సొంత ఇల్లు లేక చాలామంది నాన అవస్థలు పడుతూ కాలం వెళ్లదీసినారని ఒక్క ఇల్లు కూడా గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో మంజూరు కాలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు, తేదీ 19 4 2026 ఆదివారం రోజున రాజుపేట గ్రామంలో లబ్ధిదారులతో కలుపుకొని ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో పర్ష హన్మాండ్లు పాల్గొన్నారు, అనంతరం మాట్లాడుతూ కారే విజయ రాజేందర్లు గత 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ కాలం వెళ్ళదేశారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు మంజూరై సంవత్సరంలోపే నిర్మించుకొని ఈరోజు గృహప్రవేశం చేయడము హర్షనియమన్నారు, 30 సంవత్సరాల స్వంత ఇంటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, నవీన్, రాజయ్య, సతీష్, బారాజు, పాల్గొన్నారు.

# జ్యోతి నగర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19( ప్రజా-జ్యోతి )**స్థానిక నగరంలోని జ్యోతి నగర్‌లో కరీంనగర్ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాని కి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సి.ఏ. నిరంజనా చారి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందేళ్లుగా దేశహితం, హిందూ ధర్మం, సంస్కృతి, సాంప్రదా యాల పరిరక్షణ కోసం కృషి చేస్తోంద న్నారు.

సంఘ శతాబ్ది ఉత్సవాల భాగంగా ని ర్వహిస్తున్న హిందూ సమ్మేళనాలు వి జయవంతంగా కొనసాగుతున్నాయ ని తెలిపారు. పంచ పరివర్తన్ కార్య క్రమాల ద్వారా సామాజిక సమరత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్ర బోధన్, స్వదేశీ ఆచరణ, పౌర బాధ్యత వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తు న్నామన్నారు.సమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజనలు హిందూ సమాజానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని, హిందువులు ఐక్యంగా ఉండడం అత్యంత అవసర మని ఆయన పేర్కొన్నారు. హిందూ సమాజం సంఘటితంగా ఉంటేనే దేశం, ధర్మం సుస్థిరంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయ భావన పెంపొందించుకోవా లని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా చిన్మయ మిషన్ ఆచార్యులు బ్రహ్మచారి అక్షయ చైతన్య, సినీనటి మరియు సాం స్కృతిక కార్యకర్త పూనమ్ కౌర్, తెలంగాణ పద్యసారస్యత పీఠం అధ్య క్షులు భాను ప్రకాష్ మాట్లాడుతూ హిందూ ధర్మం పురాతనమైనదిగా, విశిష్టమైన చరిత్ర కలిగినదిగా వివ రించారు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాని కోసం అందరూ కట్టుబడి ఉండాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో జ్యోతి నగర్ హిందూ సమ్మేళన ఉత్సవ సమితి సభ్యులు, బస్తీ ప్రముఖులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కెసిఆర్ సభకు తరలి రండి..

కథలాపూర్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం తాండ్రియాలలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహ రావు ఆదేశాల మేరకు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరగబోయే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని నిర్ణయించారు. కాగా మండలంలో ఎక్కడ లేని బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం తాండ్రియాలలో చల్మెడ సైన్యం సభ తరలింపును బాధ్యతగా తీసుకోవడంతో కొత్త జోష్ కనిపిస్తోంది. ఇక్కడ నాయకులు మాజీ ఎంపీపీ కిరణ్ రావు, సీనియర్ నాయకులు గ్రామశాఖ అధ్యక్షుడు బాల్క సంజీవ్, కసారపు జలంధర్, పాలేపు రాజేష్, మంచాల మహేష్,వంగ మహేందర్, పానుగంటి తిరుజాని, సంజీవ్, అజయ్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

**భీమారం,ఏప్రిల్19ప్రజాజ్యోతి** భీమారం మండలం మన్నెగూ డెం గ్రామంలో బీజేపీ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుపై వ్యతిరేక వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు.మహిళల సాధికారతకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ వైఖరిని ప్రజలు గమనిస్తు న్నారని, అందుకే ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తె లిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వడ్లకొండ రాము, బీజేపీ నాయకులు దుంపల మనోజ్ రెడ్డి, కటకం సాగర్, గంగాధర్, కటకం శ్రీనివాస్, పెద్దిరెడ్డి, బూత్ అధ్యక్షులు వడ్లకొండ సాగర్, బొడ్డు బక్కన్న, పడిగేలా గంగారెడ్డి, పృద్వి,పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ వైఖరిని ఖండిస్తూ బీజేపీ నిరసన

**మేడిపల్లి: ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి**మహిళా సాధికారత, మహిళా గౌరవం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండీ కూటమి అడ్డుకొని బిల్లు అమలుకు ఆటంకం కలిగించేలా వ్యవహరించినందుకు నిరసనగా మేడిపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్, ఇండీ కూటమి దిష్టిబొమ్మ దహన కార్య క్రమం నిర్వహించారు.మహిళల అభ్యున్నతిని లక్ష్యంగా తీసుకొచ్చిన బిల్లును అడ్డుకొని మహిళలను వంటగదికే పరిమితం చేయాలన్నదే కాంగ్రెస్ ఆలోచన విధానమని మండిపడ్డారు. శివకుమార్, ఎస్.ఎన్ రెడ్డి, , ధర్మారెడ్డి, మధు, సర్పం చులు లక్ష్మీపతి, మన్నెగూడెం సర్పంచ్ నివేదిత మనోజ్ రెడ్డి, కమ్మరిపేట సర్పంచ్ కోటగిరి లింగం, మండల నాయకులు హనుమాడ్లు, మాజీ ఎంపీటీసీ మ్యాకల రాజు, రమేష్, హన్మంతాచారి, బోయిని రఘు, వడ్లగట్ట గణేష్, చందా రమేష్, అల్లె రాజేష్, నరేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19( ప్రజా-జ్యోతి )** ఈనెల 14 నుండి 20 వరకు ని ర్వహిస్తున్న జాతీయ అగ్నిమాపక వారో త్సవాలలో భాగంగా కరీంనగర్ జిల్లా అగ్నిమాపక శాఖ సిబ్బంది నగరంలో అగ్నిమాపక శకటాల ర్యాలీని నిర్వహిం చారు. జిల్లా అగ్నిమాపక అధికారి ఎం .శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 40 మంది సిబ్బంది, 11 వాహనాలు పది కిలోమీ టర్ల మేర ర్యాలీ నిర్వహించాయిఈ సం దర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ప్రజలను చైతన్య పరిచేందుకు మాక్ డ్రిల్స్, ప్రద ర్శనలు, అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున తీసుకో వలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వి వరిస్తున్నామని, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు చర్యలపై వివరిస్తు న్నామని అన్నారు. ర్యాలీ సందర్భంగా ప్రజలకు ప్రమాద నివారణ సూచనల ను తెలియజేసే కరపత్రాలను అందజే శారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు రాజకుమార్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాలలో రాజకీయ సెగ

**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):**

జగిత్యాల పట్టణంలో రాజకీయ వా తావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రేపు జరగనున్న 'ప్రజా ఆశీర్వాద సభ'కు సర్వం సిద్ధమవుతున్న వేళ, గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీలను ధ్వంసం చేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది, బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభ కోసం పట్టణమం తా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో పాత బస్టాండ్ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరియు స్థానిక నాయకుడు జీవన్ రెడ్డిల చిత్రాలతో కూడిన భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

అయితే, ఆదివారం బైక్‌పై వచ్చిన కొందరు దుండగులు ఉద్దేశపూర్వ కంగా జీవన్ రెడ్డి ఫోటోను లక్ష్యంగా చేసుకుని ఫ్లెక్సీని చింపివేసి పరా రయ్యారు.దింతో తమ నాయకుడి ఫ్లెక్సీని ధ్వంసం చేశారన్న వార్త తెలియగానే జీవన్ రెడ్డి అనుచరు లు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాత బస్టాండ్ కూడలికి చేరుకున్నారు. ప్రత్యర్థి పార్టీల పనేనని ఆరోపిస్తూ వారు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.సభ విజయవంతం అవుతుందనే భయంతోనే కొందరు పిరికిపందల్లా ఈ చర్యకు పాల్పడ్డా రు. ఇలాంటి బెదిరింపులకు మేము భయపడము, అని నాయకులు మండిపడ్డారు. పట్టణ రాజకీయ వర్గాల్లో మరో ఆసక్తికర చర్చ కూడా సాగుతోంది. జీవన్ రెడ్డి నివాసం వద్ద పార్టీ జెండాలు కనిపించక పోవడంపై గత కొన్ని రోజులుగా కొందరు అసహనంతో ఉన్నారని, ఆ అసంతృప్తి వల్లే ఈ ఘటన జరిగి ఉండవచ్చని స్థానికంగా వినికిడి. పార్టీలోని అంతర్గత విభేదాలా లేక ప్రతిపక్షాల కుట్రలా అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

సభకు కేవలం ఒక్క రోజు మాత్రమే సమయం ఉండటంతో, ఈ ఘటన పార్టీ శ్రేణుల్లో ఆందోళన పెంచుతోంది. భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని, బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

